లోపలి పేజీల్లో...

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 07-4-2025 పేజీలు : 7







# కల్యాణం.. కమనీయం

జమ్మికుంట, ఏప్రిల్06(ప్రజాజ్యోతి):
అపర భద్రాద్రి ఇల్లందకుంటలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉదయాన్నే ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకిలో ఊరేగించారు.సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రధాన ద్వారం నుంచి పల్లకిపై మేళ తాళాలతో స్వామి వారికి ఎదుర్కోళ్లు నిర్వహించి కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు..వేడుకలలో మహిళల కోలాట నృత్యాలు,డప్పు వాయిద్యాలు భక్తులను కట్టుకున్నాయి. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను మేళతాళాలతో కళ్యాణ మండప వేదిక వద్ద సమర్పించారు..


మిగతా 7లో...

### వైభవంగా ఇల్లందకుంట శ్రీ సీతారాముల కల్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..
  జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..సిపి గౌస్ ఆలం..
- పకడ్బందీగా పోలీసు బందోబస్తు..
- రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో మహా అన్నదానం..
- పలు స్వచ్ఛంద సంస్థల సామాజిక సేవ..
- జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం...

రాములోరి కల్యాణం ఫోటోలు
లోపలి పేజీల్లో...





# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**జగిత్యాల టౌన్, ఏప్రిల్06, (ప్రజాజ్యోతి):** శ్రీరామనవమిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోనీ పురానిపేట్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శ్రీరామ కళ్యాణాన్ని వేడుకలా జరిపారు ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారిని ఊరే గింపుగా కళ్యాణ మంటపనికి తీసుకొనివచ్చి ఆలయ అర్చకులు ఆరుట్ల పూర్ణచంద్ర చార్యులా ఆద్వర్యంలో స్వామివారి కల్యాణన్ని వేడుకలా జరిపారు ఈకళ్యాణా నికి చుట్టుపక్కల భక్తులు విచ్చేసి కల్యాణాన్నీ వీక్షించారు కళ్యాణ మహోత్సవం





అనంతరం విచేసినటువువంటి భక్తులకు అన్నదానం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఇల్లందకుంట, ఏప్రిల్06( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు లో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బూత్ అధ్యక్షుడు గురుకుంట్ల సంజీవ్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో బీజేపీ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద పార్టీ బీజేపీ అన్నారు. అటల్ జీ, అద్వానీజీ లాంటి ఎందరో నాయకుల త్యాగ ఫలితమే దేశంలో 25 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కుల దేవేందర్, ఉప్పు దుర్గయ్య, మురహరి శంకర్,బీనవేని సురేష్, కంపేట




సంతోష్, నాగరాజు, ఐలయ్య, లింగయ్య, రామక్క, బాలు పాల్గొన్నారు..

# మత సామరస్యానికి ప్రతీక లొంకకేసారం గ్రామం

## - శోభాయమానంగా సీతారాముల కళ్యాణం


**రామగిరి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న లొంకకేసారం గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ కేంద్రంలో దశాబ్దం క్రితం నిర్మించిన ఈ ఆలయంలో గత ఆరు సంవత్సరాలుగా సీతారాముల కళ్యాణాన్ని గ్రామస్థులంతా ఏకమై భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో ప్రత్యేకత ఏమిటంటే, గ్రామంలోని ముస్లిం సోదరులు కూడా హిందూ పండుగల్లో చురుకుగా పాల్గొంటూ, సహకారం అందిస్తున్నారు. రాష్ట్ర ఏర్పాట్ల తర్వాత ఏర్పడిన చిన్న గ్రామ పంచాయతీ అయిన లొంకకేసారంలో తొలి సర్పంచిగా ముస్లిం మతానికి చెందిన ఎండి మంజూర్ ఎన్నిక కావడం గ్రామ మత సామరస్యాన్ని స్పష్టంగా సూచిస్తుంది. గ్రామంలోని ముస్లిం సోదరులు ప్రతి హిందూ పండుగ, ఉత్సవాల్లో సమానంగా భాగస్వామ్యం వహించడం ఈ గ్రామానికి ప్రత్యేకతను ఇస్తోంది. ఈ సంవత్సరం నిర్వహించిన కళ్యాణ మహోత్సవంల్లో భక్తులు పెద్ద ఎత్తున హాజరై, రామరసం ఆస్వాదిస్తూ కార్యక్రమాన్ని తిలకించారు. ఆలయ పూజారి కోవెల శ్రీనివాసాచార్యులు, అర్చకులు కంజర్ల



వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించబడింది. గ్రామస్థులు తమ శక్తికి తోడుగా ధన, వస్తు రూపంలో విరాళాలు సమర్పిస్తూ, కలసికట్టుగా ఈ ఉత్సవాన్ని చేశారు. కళ్యాణ అనంతరం భక్తులు స్వామివార్లను దర్శించి, అక్షింతలు తీసుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. లొంకకేసారం గ్రామం మతాల మధ్య ఐక్యతకు ప్రతీకగా నిలిచి, సమానాభిప్రాయాలతో మత సామరస్యాన్ని సమర్థంగా పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

# కమనీయం కడురమణియం రాములోరి కళ్యాణ వైభోగం

**చొప్పదండి, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి):** కమనీయం కడురమణియం సీతారాముల కళ్యాణ వైభోగం అన్న చందంగా వేదమంత్రాల మధ్య అభిజిత్ లగ్నంలో చొప్పదండి సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వేల ఏళ్ల సంవత్సరాల చారిత్రాత్మక చరిత్ర కల్గిన రామాలయంలో జరిగిన రాములోరి కళ్యాణోత్సవం లో వేలాదిమంది భక్తులు పాల్గోన్నారు. ఆలయ అనువంశిక అర్చకుల పర్యవేక్షణలో యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ నిర్వహణ ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానం లో వేలాదిమంది పాల్గోన్నారు. ఆలయ పునర్నిర్మాణం కోసం బాల ఆలయం నిర్మాణంకు త్వరలో నే పనులు ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలిపారు. నిర్మాణం కోసం ధన, కనక ,వస్తు రూపంలో సహకరించే దాతలు ఆలయ అబివృద్ధి నిర్వహణ కమిటీ ని సంప్రందించాలన్నారు. యజ్ఞిణికులు సింహాచలం మురళిమేహనచార్యుల వేదమంత్రాల మధ్య జరిగిన కళ్యాణోత్సవం లో మాజి ఎమ్మేల్యే సుంకేరవిశంకర్ దంపతులు,



మాజి మున్సిపల్ చేర్మన్ గుర్రం నీరజరేడ్డి, ఆలయ అనువంశిక అర్చకులు, యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏలిగేటి సంజివ్, ఖాజు, గుంటి శ్యాం, జిట్టకుమార్, మాత యూత్ క్లబ్ సభ్యులు, హిందు సంస్థల బాధ్యులు పలువురు పాల్గోన్నారు.

# ఆబాది లో వైభవంగా సీతారాముల కళ్యాణం

**జమ్మికుంట, ఏప్రిల్06 ( ప్రజాజ్యోతి ):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి దేవాలయం లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవం గా నిర్వహించారు.. శ్రీరామ నవమి సందర్భంగా ఉద యాన్నే ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి సీతా సమేతంగా రాముల వారిని కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు.. , ఆలయ అర్చకులు వేదమంత్రోశ్చారణ మధ్య కల్యాణం తంతు ప్రారంభించారు. మొదట స్వామివారికి యజ్ఞోపవీతం చేయించారు. అభిజిత్ లగ్న సుముహూర్తమున మధ్యాహ్నం 12:30 గంటలకు శ్రీ సీతారాములకు జీలకర్రబెల్లం కార్యక్రమాన్ని జరిపించారు. మంగళసూత్రం రాములోరి చేతి దగ్గర స్పర్శించి మాంగళ్యధారణ చేయించారు. ఏడాదికోసారి జరిగే అద్భుతఘట్టం రాములోరి కళ్యాణం చూసి భక్తులంతా పులకించిపో యారు.. అనంతరం అన్న ప్రసాద వితరణ దేవాలయం ఆధ్వర్యం లొ నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు..

# వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు

**కోరుట్ల ఏప్రిల్ 06 ప్రజజ్యోతి ప్రతినిధిః**

కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని



శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు విజేత దంపతులు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ సీతారామచంద్ర ప్రభు కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులతో పాటు పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ పుప్పాల ప్రభాకర్, ఉమాదేవి దంపతులు, నాయకులు ఎతిరాజం నర్సయ్య, పలువురు పట్టణ ప్రముఖులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం




**కొడిమ్యాల,ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి):** మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన రొక్కం రాజేందర్ రెడ్డి కుమార్తె సమన్విత జవహర్ నవోదయ పరీక్షలో సీటు సాదించినందున ఆదివారం ఆదిత్య హాస్పిటల్ డాక్టర్లు నోహర్,సాహుల్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నవోదయలో సీటు సాధించిన సమన్విత భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని కోరారు.

# కన్నుల పండువలా శ్రీసీతారాముల వారి కళ్యాణం

## గ్రామాల్లో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

### పెద్ద ఎత్తున మహా అన్నప్రసాదం ఏర్పాటు...



**చిగురుమామిడి ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఆదివారం శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా దేవాలయాలలో వేద బ్రాహ్మణులు, అర్చకుల వేద-మంత్రోచ్చారణ మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువలా నిర్వహించారు.ఈ సందర్భంగా సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో,చిగురుమామిడి లో, కొండాపూర్ లో,లంబాడి పల్లెలో,చిన్న ముల్కనూర్ తదితర గ్రామాల్లో అర్చకుల వేద మంత్రోచ్చారణ మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు హాజరై స్వామి-అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, పుస్తె-మట్టెలు,ఓడి బియ్యం, కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.శ్రీ సీతారాముల వారి కళ్యాణం జరిగిన ప్రతి గ్రామంలో అన్నప్రసాదం కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.అనంతరం శోభాయాత్రలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,నాగేల్లి లక్ష్మారెడ్డి,పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,మెడబోయిన తిరుపతి,బింగి సంపత్,వంగర మల్లేశం,మార్క రాజు గౌడ్,పాశం కేశవరెడ్డి,గందే సంపత్,కయ్యం తిరుపతి,నక్క రాజేందర్,ఐరెడ్డి ధర్మేందర్ రెడ్డి, ఫిలిం డైరెక్టర్ ముక్కెర వినయ్ బాబు,గందే రాజయ్య,నాగేల్లి రాజిరెడ్డి,మంద కృష్ణయ్య, చందబోయిన రాజు యాదవ్, కక్కెర్ల రాజయ్య గౌడ్,సబ్బని సంపత్, రాధారపు శ్రీనివాస్,కాటం సంజీవరెడ్డి, పింగిలి రాంరెడ్డి,జంగా శ్రీనివాస్ రెడ్డి,ఐరెడ్డి రాజిరెడ్డి,కిషన్ రెడ్డి,పైడిపల్లి సతీష్,పైడిపల్లి మల్లేశం,పోతారవేణి సంపత్,బింగి లింగయ్య,మన్నుర్తి రవి,మన్నుర్తి ఐలయ్య,కొత్త తిరుపతి,చందబోయిన పరశురాములు,బోట్ల స్వామి,తోట లక్ష్మి,కయ్యం సుజాత, బండారుపల్లి పద్మ, స్వరూప రాణి,గందే సరవ్వ,కయ్యం సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామనవమి సందర్భంగా పటిష్ట బందోబస్త్

## పోలీసు కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 06,ప్రజాజ్యోతి:**శ్రీరామనవమి సందర్భంగా కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించే శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవానికి సుమారు 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు.ఆలయం, కల్యాణ మండపం,వి.ఐ.పి. గ్యాలరీలను ఆదివారం ఉదయం హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ తో కలిసి సీపీ అక్కడ ఏర్పాటుచేసిన బందోబస్తును ఆదివారం పర్యవేక్షించారు.కల్యాణ మండపంకు వెళ్లే ప్రవేశ మార్గం వద్ద ఏర్పాటు చేసిన డి.ఎఫ్.ఎం.డి. లు, ఈ కార్యక్రమం కొరకు పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును, ఆలయ పరిసరాలను పోలీసు కమీషనర్ స్వయంగా పరిశీలించారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ తరుపున అవసరమైన అన్నీ భద్రతా చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# నేషన్ ఫస్ట్ నినాదంతో దేశసేవకు అంకితమైన అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి

## ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వగృహంపై పార్టీ జెండా ఎగరవేసిన బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి):**నేషన్ ఫస్ట్ నినాదంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల తన స్వగృహంపై బొంతల కళ్యాణ్ చంద్ర పార్టీ పతాకాన్ని ఎగరవేసి, పార్టీ ఫౌండర్స్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం , త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, పార్టీకి వారు చేసిన సేవలు మరువలేనివన్నారు . నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా జీవిస్తూ , దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పగలు రాత్రి శ్రమిస్తున్న కార్యకర్తలే బిజెపికి అతి పెద్ద బలమన్నారు. అలాంటి కార్యకర్తల బలంతోనే నేడు ప్రపంచంలోనే బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. దేశసేవ, ప్రజా సేవ కోసం పరితపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన పార్టీలు కేవలం రాజకీయాలే చేసి వారి ఎదుగుదల కోసమే ప్రయత్నం చేశాయని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడు స్వార్థక ప్రయోజనాల కోసం పనిచేయలేదని, నిరంతరం దేశం సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచించి పని చేసిందన్నారు. స్వచ్ఛమైన, పారదర్శక పాలన కొనసాగిస్తూ, అభివృద్ధి ప్రయోజనాలు నేడు ఎటువంటి వివక్ష లేకుండా చివరి దశలో ఉన్న పేదలకు చేరే విధంగా జవాబు దారితనంతో బిజెపి ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 6:**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గూడపు జనార్దన్ రెడ్డి జిల్లా కౌన్సిలింగ్ సభ్యుడు డాక్టర్ కుమార్ నాయకులు పిల్లలమర్రి రాములుచంద్రమౌళి రాజయ్య సంతోష్ వెంకటేశ్వర్లు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



**రాయికల్ మండలం, అల్లీపూర్ గ్రామం ఏప్రిల్6 ( ప్రజా జ్యోతి న్యూస్):**ఈరోజు శ్రీరామ నవమిని పురస్కరించుకొని అల్లీపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం హనుమాన్ శోభ యాత్ర చేయడం జరిగింది. అనంతరం. ఉత్సవమూర్తులను సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేసి వేదిక పైన ఆసీనులను చేసి హనుమాన్ దేవాలయ అర్చకులు వినయ్ అయ్యగారు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో అధికారులు, భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, రాయికల్ మండలం తాసిల్దార్ ఎండి ఖయ్యూం, గ్రామపంచాయతీ సెక్రెటరీ శేఖర్, గ్రామపంచాయతీ కారోబార్ రాజేందర్, సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, బాలే చంద్రశేఖర్ హనుమాన్ దేవాలయ ఉత్సవ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట మండలంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఇల్లందకుంట,ఏప్రిల్06( ప్రజాజ్యోతి ):**



ఇల్లందకుంట మండలంలోని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6 న స్థాపించబడిందని రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం ప్రస్తుతం 303 స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ ఘనత మొత్తం ఎలాంటి ఆశ ఆకాంక్ష లేకుండా దేశం కోసం ధర్మం కోసం అంటూ పనిచేస్తున్న కార్యకర్తల కృషి అని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని జెడ్పిటిసి స్థానాలు అన్ని ఎంపీటీసీ స్థానాలు అన్ని సర్పంచ్ స్థానాలు గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు,బూత్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, బూత్ ప్రధానకార్యదర్శి చిట్ల తిరుపతి, చిట్ల రవి,కొలిపాక రాంబాబు, మూడేడ్ల రాజు, నెల్లి రవి, మూడేడ్ల సాయి, మూడేడ్ల సారయ్య, మారపెల్లి ప్రవీణ్, బుర్ర వేణు, దేవునిరి కుమార్, చిట్ల నర్సింగం, నెల్లీ సుధాకర్,బుర్ర సుధాకర్, మూడేడ్ల రామస్వామి, తుడి శేఖర్,చిట్ల వెంకటేష్ పాల్గొన్నారు..

# మతంమారితే హిందువులు మనుగడ సాధించడం అసాధ్యం

**-తెలుగురాష్ట్రాల్లో పనిగట్టుకొని హిందుత్వంపై దాడి..**

**-ప్రపంచవ్యాప్తంగా సనాతనధర్మం విస్తరిస్తోంది..**

**-గోవులు, ఆలయాలు దేశ సాంస్కృతిక వారధులు..**

**-రాధామనోహరదాస్, శివానందస్వామీజీ ఉద్ఘాటన..**

**-వైభవంగా హిందూవాహిని శ్రీరామ మహాశోభయాత్ర..**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్06(ప్రజాజ్యోతి):** అత్యంత ప్రాచీన ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన భారతదేశానికి సకలదేవతలకు నిలయాలైన గోవులు, ఆలయాలు సాంస్కృతిక వారధులుగా నిలిచాయని ప్రముఖ భగవద్గీత ప్రచారకర్త రాధామనోహరదాస్, తెలాంగాణా ప్రాంత ధర్మాచార్యులు శివాశివానంద స్వామీజి అన్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని హిందువాహిని ఆద్వర్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలో చేపట్టిన మహా శోభయాత్ర కార్యక్రమానికి విచ్చేసిన ఇరువురు మాట్లాడుతూ, మతం మారితే హిందువులు మనుగడ సాధించడం అసాధ్యమని తేల్చి చెప్పారు. ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా సనాతనధర్మ ఆచరణ



దిశగా అనేక దేశాల ప్రజలు ముందుకు వస్తున్నారని, అలాంటి సమయంలో హిందుత్వాన్ని వదిలివెళ్ళడం మూర?త్వమే అవుతుందని తెలిపారు. బలమైన ప్రాచీన హిందుత్వమూలాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అనేక యేళ్ళపాటు హిందూధర్మం పట్ల విషాన్ని చిమ్మిన పాలకుల అసలు నిజస్వరూపం బయట పడుతోందన్నారు. హిందూ ధర్మాన్ని మరిన్ని తరాలకు అందించేలా తమ కార్యచరణ ఉండబోతుందన్నారు. ధర్మ రక్ష్ణ కొరకు ప్రతీ హిందువు శివాజీ



మహరాజ్ వలే పోరాటం చేయవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. హిందుత్వ వ్యతిరేక శక్తుల పీచమణచడంలో కీలకభూమిక పోషించాలని వారు సూచించారు.

**భారీగా తరలివచ్చిన కార్యకర్తలు..**

హిందూవాహిని చేపట్టిన మహా శోభయాత్ర విజయవంతమైనది. వేలాదిగా హిందూవాహిని కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాలకు చెందిన నాయకులు తరలిరావడంతో పట్టణ వీధులన్ని కాషాయవర్ణంతో నిండిపోయాయి. సీతాసమేత శ్రీరాములవారు, హనుమంతుడు, ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా జనం తరలిరావడం అన్ని వర్గాలను విస్మయానికి గురిచేసింది. అటు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ యాత్రలో హిందూవాహిని జిల్లా సహా సం యోజక్ వియ్యంకార్ సాయికుమార్, నాయకులు పూసాల శ్యాంసుందర్, విజయ్, సాయివెంకి, ప్రవీన్, క్రాంతి, మారుతి, నరేష్, వంశీ, బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, తదితరులు పాఒల్గొనారు.

# వైభవంగా మామిడిపల్లిలో రాములోరి కల్యాణం

**- రామనామస్మరణతో మార్మోగిన రాములగుట్ట**

**- 30వేలకు పైగా తరలివచ్చిన భక్తులు**

**కోనరావుపేట, ఏప్రిల్ 6:(ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దీంతో రాములగుట్ట రామనామస్మరణతో మారోగింది. అలయ అధికారులు స్వామివారి కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో ముస్తాబు చేశారు. అనంతరం స్వామివారి వైపు అర్చకులు, అమ్మవారి వైపు అధికారులు ఉండి ఎదుర్కొలు ఘట్టాన్ని అపూర్వంగా నిర్వహించారు. అధికారులు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. యాజ్ఞచార్యులు మరింగంటి రామగోపాల చార్యులు, అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్ శ్రీ సీతారామస్వామి ఉత్సవవిగ్రహాలను నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. పల్లకిలో స్వామివారి విగ్రహాలను ఉంచి మంగళవాయిద్యాలు, భక్తుల భజన సంకీర్తనలతో ముస్తాబు చేసిన వేదికపైకి తీసుకువెళ్లారు. అనంతరం వేదామంత్రోచ్చరణాల మధ్య సుముహూర్తమున స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యధారణ చేశారు. ఈ కల్యాణ క్రతువును వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన 30వేల మంది భక్తులు వీక్షించారు. అనంతరం వెంట తెచ్చుకున్న ఒడి బియ్యం, కట్నాకానుకలను స్వామివారికి సమర్పించారు. కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ అధికారులు స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులకు అన్ని



రకాల ఏర్పాట్లు చేయడంతో పాటుగా అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు, శ్రీరామంజనేయ సేవాసమితి సభ్యులు అన్నదాన సేవలో పాల్గొన్నారు.హాజరైన ప్రముఖులు.. స్వామివారి కల్యాణ తంతుకు పెద్ద ఎత్తున భక్తులు రావడంతో పాటు పలువురు ప్రముఖులు కల్యాణాన్ని తిలకించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య కల్యాణానికి హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఇక్కడ సూపరిండెంట్ వేంకటప్రసాద్, డీఈ మహిపాల్‌రెడ్డి, ఏఈ నాగరాజు, ఇన్‌చార్జీ నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు దేవయ్య,లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి, శ్రీరామంజనేయ భక్తులు తదితరులు ఉన్నారు.

# ఇల్లందకుంట జాతరలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం






**ఇల్లందకుంట,ఏప్రిల్06,( ప్రజాజ్యోతి ):** అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఆలయంలోపల ఆలయం బయట క్యాంపులు నిర్వహించారు.. ఈ శిబిరంలో హుజురాబాద్ డిప్యూటీ డాక్టర్ చందు, పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్, పల్లె దవాఖాన డాక్టర్లు కళ్య5ణ్ హిమజా, రోజా, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సిహెచ్ఓ శ్యామల శ్రీనివాస్ బాలశౌరి, విజయశ్రీ,, దేవేందర్ రెడ్డి అశోకు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం 108 వాహనం అందుబాటులో ఉంచారు. ...

# ఇందిరమ్మ రాజ్యంలో మంజూరు.. ప్రజా పాలనలోనైన బిల్లు వచ్చేనా

**- ఫలించని పదేండ్ల నిరీక్షణ...**

**- ఆశతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ కాలనీ వాసులు**



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 6, (ప్రజా జ్యోతి).**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని పదిసంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు బిల్లులు రావడం లేదంటూ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2006వ సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, అప్పుడు సరిగా బిల్లులురాక 2013వ సంవత్సరంలో అప్పుచేసి ఇల్లు నిర్మించుకున్నామని, తర్వాత వచ్చిన తెలంగాణ ప్రభుత్వంలోనైనా ఇల్లులు వస్తాయి అనుకుంటే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 10సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో మరల తమలో ఆశలు చిగురించాయని తమకు ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వం మళ్లీ వచ్చిందని ఎంతో ఆనందం వ్యక్తం చేశామని అన్నారు.. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన ఇప్పటివరకు తమను పట్టించుకోవడంలేదని ఈ విషయాన్ని కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రావాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించకపోతే కాలనీవాసులందరూ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## ఆదర్శనగర్‌లో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 06,ప్రజాజ్యోతి:**
ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకుని స్థానిక 23 డివిజన్ ఆదర్శనగర్ లో సీతారాముల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో ఈ మహోత్సవం కనులపండుగా సాగింది.దేవస్థానం కల్యాణోత్సవ మండపంపై నవమి వేడుకలతో పాటు,సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.ఉదయం పది గంటలకు ఈ మహోత్సవం ప్రారంభం కాగా ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు.అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు,పుష్ప,గంధాలతో అలంకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.తీర్థ ప్రసాదాలు,తలంబ్రాలతో పాటు తాగునీరు,భోజన వసతి కల్పించారు.భక్తులు పెద్దఎత్తున సీతారాముల కల్యాణోత్సవానికి తరలి వచ్చి కళ్యాణాన్ని తిలకించారు,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి,ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య,కార్యదర్శి దామరపల్లి భూంరెడ్డి,కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్,గంధం లక్ష్మీనారాయణ,మనోహర్,తోట సత్యనారాయణ,సిద్ద రామూర్తి,ఇట్టినేని శ్రీనివాస్,దామరపెల్లి జయపాల్ రెడ్డి,ఆర్.శేఖర్,వి. శ్రీధర్,ఈ.కోటేశ్వర్,డి.వంశీధర్ రెడ్డి,ఈ.రమేష్,రోజర్ బిన్నీ,భక్తులు తదితరులు పాల్గొన్నారు,

## చొప్పదండిలో వైభవంగా సీతారాముల కళ్యాణం

**చొప్పదండి, ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పట్టణం నడి మధ్యలో రామాలయం ఉండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ తదితరులు హాజరయ్యారు. చొప్పదండి యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు కల్పించారు.కాగా స్థానిక వ్యవసాయ మార్కెట్ శ్రీ భక్తాంజనేయ దేవాలయం లోనూ జానకి రాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వివేకానంద యూత్ క్లబ్, ఆలయ కమిటీ, భక్త సమాజం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వం పొందారు.



## కళ్యాణం కమనీయం.. వైభవంగా ఇల్లందకుంట

# శ్రీ సీతారాముల కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..సిపి గౌస్ ఆలం
- పకడ్బందీగా పోలీసు బందోబస్తు.. - రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో మహా అన్నదానం..
- పలు స్వచ్ఛంద సంస్థల సామాజిక సేవ.. - జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం...



**జమ్మికుంట, ఏప్రిల్06( ప్రజా జ్యోతి):**
అపర భద్రాద్రి ఇల్లందకుంటలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉదయాన్నే ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకిలో ఊరేగించారు.సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రధాన ద్వారం నుంచి పల్లకిపై మేళ తాళాలతో స్వామి వారికి ఎదుర్కోళ్లు నిర్వహించి కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు..వేడుకలలో మహిళల కోలాట నృత్యాలు,డప్పు వాయిద్యాలు భక్తులను కట్టుకున్నాయి. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను మేళతాలాలతో కళ్యాణ మండప వేదిక వద్ద సమర్పించారు.. పూజారులు ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు అలంకరించారు...ముత్యాలు, పగడాలు, పచ్చలహారంతో సీతారాములు మెరిసిపోయారు.ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, ఆలయ అర్చకులు వంశీధరాచార్యులు, శేషం సీతారామాచార్యులు వేదమంత్రోశ్చారణ మధ్య కల్యాణం తంతు ప్రారంభించారు. మొదట స్వామివారికి యజ్ఞోపవీతం చేయించారు.అభిజిత్ లగ్న సుముహూర్తమున మధ్యాహ్నం 12:30 గంటలకు శ్రీ సీతారాములకు జీలకర్రబెల్లం కార్యక్రమాన్ని జరిపించారు.మంగళసూత్రం రాములోరి చేతి దగ్గర స్పర్శించి మాంగళ్యధారణ చేయించారు. ఏడాదికోసారి జరిగే అద్భుతఘట్టం రాములోరి కళ్యాణం చూసి భక్తులంతా పులకించిపోయారు. కొలిచిన వారి కొంగుబంగారంగా ప్రతీతి ఉన్న అపర భద్రాద్రి రామయ్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు రామనామాన్ని స్మరించారు. కళ్యాణ వేదిక ప్రాంగణమంతా భక్తుల జయజయ నినాదాలతో, మార్మోగిపోయింది...

**ముత్యాల తలంబ్రాలు- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,సిపి గౌస్ ఆలం**
సాధారణంగా ఇల్లందకుంట శ్రీ సీతారాముల కళ్యాణం కి ప్రతి ఏటా ఆనవాయితీగా శ్రీరామ నవమికి ప్రభుత్వం తరఫున కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం సీతారాముల కళ్యాణ అంతు పూర్తయింతవరకు సాధారణ భక్తుల వలె కళ్యాణాన్ని తిలకిస్తూ మొక్కులు చెల్లించారు.

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో పకడ్బందీగా పోలీసు బందోబస్తు..**
ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ భారీగా పోలీసుల బందోబస్తు నిర్వహించారు. కళ్యాణ వేదిక ప్రాంగణంలో సీసీ కెమెరాల ద్వారా నిఘా నేత్రాన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.. రెండు రోజుల ముందుగానే జాతరకు వచ్చే భక్తులు ఏ రూట్ వారు ఎక్కడ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలో ముందస్తుగా వీడియోను తయారుచేసి సోషల్ మీడియా ద్వారా భక్తులకు అందించడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు.. ఉదయం నుంచే బైపాస్ రూట్‌లలో వాహనాలను మళ్లించారు.. భక్తుల అధిక సంఖ్యలో రావడంతో పోలీసులు కొంత మందిని అడ్డుకోవడంతో ఇబ్బందులు పడ్డారు.ముందు అనుకున్న ప్రకారమే ప్రజా ప్రతినిధులు తో కొంత మందిని మాత్రమే లోపలికి పంపించి మిగతా వారిని ఆపివేశారు. బ్రహ్మోత్సవాలలో ఏమైనా అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండడానికి ముందస్తుగా ఫైర్ ఇంజన్ ని కూడా ఆలయ ప్రాంగణం వద్ద సిద్ధంగా ఉంచారు.. కరెంటు విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు విద్యుత్ సరఫరా లో నాణ్యత లోపించకుండా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కల్యాణం వేడుకలు సజావుగా జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు...

**రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో మహా అన్నదానం :**
శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.కల్యాణ వేడుకలకు హాజరైన భక్తులకు జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు..సుమారు 30వేల మంది కి సరిపడా భోజనాలు పలురకాల కూరగాయలతో చేపించారు.. భక్తులకు అవసరమైన తాగునీరు మజ్జిగ భోజన సౌకర్యాలను కల్పించారు..

**పలు స్వచ్ఛంద సంస్థల సామాజిక సేవ:**
వేసవి కాలం కావడం, ఎండ ఎక్కువగా ఉండడంతో ఇల్లందకుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ముందస్తుగానే భక్తులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.సత్యసాయి సేవా సంస్థ, కల్కిభగవన్ సేవ సమితి, శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు కళ్యాణ మండపంలో మంచి నీటిని, మజ్జిగను, పాలు బిస్కెట్లు బెల్లం పానకం ఉచితంగా పంపిణీ చేశారు... భక్తులకు కళ్యాణ వేదిక వద్ద ప్రాంగణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు వాల్టర్లు క్యూ లైన్ ల ద్వారా భక్తులను గ్యాలరీలలో కూర్చోబెడుతూ భక్తులకు తాగునీటి సౌకర్యాన్ని అందించారు భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి తీసుకువచ్చిన తలంబ్రాల బియ్యాన్ని ఇతర పూజ సామాగ్రిని స్వీకరించి స్వామివారికి సమర్పించడంలో వాలింటర్లు స్వచ్ఛంద సంస్థలు కృషి చేశారు.. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మి కిరణ్, ఆర్డిఓలు రమేష్, మహేష్, స్థానిక తహసిల్దార్ రాణి, ఆలయ ఈవో సుధాకర్, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్, వీణవంక ఎస్ఐ తిరుపతి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ - గణపతి,ఇల్లందకుంట మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని-వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

